క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం



రూ.లక్ష విరాళం ఇస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాంతరాజు

రొళ్ల: మండల పరిధిలోని జీరిగేపల్లిలో వెలసిన అమ్మాజి జాతర మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అమరాపురం మండలం హలకూరు కాంతరాజు ఆలయ నిర్మాణానికి రూ.1,00,001 ఆర్థిక సాయాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళాలు

హిందూపురం: హిందూపురం సడ్లపల్లిలో ఆంజనేయస్వామి దేవస్థానం నిర్మాణానికి కడగత్తూరుకు చెందిన రాజగోపాల్‌రెడ్డి, షర్మిల రూ.25,116, పెద్దానపల్లికి చెందిన రంగారెడ్డి, రాధ రూ.25,116లు, సడ్లపల్లికి చెందిన పాపిరెడ్డి ఫ్యామిలీ రూ.30 వేలు, కృష్ణమూర్తి రూ.10,116ను అందజేశారు. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులు ప్రకటన విడుదల చేశారు.

చికిత్స పొందుతూ కార్యదర్శి మృతి



కృష్ణప్రసాద్ (ఫైల్)

సోమందేపల్లి: మండలంలోని నల్లగొండరాయనపల్లిలో గత నెల 27న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పంచాయతీ కార్యదర్శి కృష్ణప్రసాద్ (55) గురువారం మృతి చెందినట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. మదనపల్లిలో కార్యదర్శిగా పనిచేస్తుండగా విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంలో సోమందేపల్లికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. అనంతపురంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళకు తీవ్ర గాయాలు

రొళ్ల: మండల పరిధిలోని హెచ్‌ఎం పల్లి గ్రామ సమీపాన దాసప్ప వక్కతోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చిక్కమ్మ అనే మహిళ తీవ్రంగా గాయపడింది. వివరాలు.. బీజీ హళ్లి పంచాయతీ పరిధిలోని జీజీ హట్టికి చెందిన లేట్ దాసప్ప భార్య చిక్కమ్మ పని నిమిత్తం రొళ్ల పట్టణానికి వచ్చి తిరుగు ప్రయాణం అయింది. హెచ్‌ఎం పల్లి సమీపంలోకి రాగానే గుడిబండ వైపు నుంచి గుర్తు తెలియని వాహనం చిక్కమ్మను ఢీకొని వెళ్లిపోయింది. ఆమెను వైద్యం కోసం మడకశిర ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

దెబ్బతింటున్న గ్యాస్ పైప్‌లైన్



హౌసింగ్‌బోర్డులో దెబ్బతిన్న పైప్‌లైన్‌ను సరిచేసిన దృశ్యం

హిందూపురం: పట్టణంలో సిటీ గ్యాస్ పైప్‌లైన్ కనెక్షన్‌ను వేగవంతంగా విస్తరిస్తున్న తరుణంలో కొన్ని చోట్ల అనాధికార తవ్వకాల కారణంగా గ్యాస్ పైప్‌లైన్ దెబ్బతింటోందని ఏపీపీ ప్రథమ్ సంస్థ ప్రతినిధి జి.మహేష్ తెలిపారు. ఇటీవల ప్రజలు డ్రైనేజి కనెక్షన్ కోసం ఇష్టానుసారంగా తవ్వుతుండటంతో గ్యాస్ పైప్‌లైన్ లీకేజీ అవుతున్నాయన్నారు. గ్యాస్ లీకేజీలు, ప్రమాదాలను నివారించడానికి రోడ్డు తవ్వాకాల సమయంలో 1800 2022 999కు కాల్ చేయాలన్నారు.

కెంపే గౌడ విగ్రహావిష్కరణ

పావగడ: బెంగళూరు నగర నిర్మాత, వక్కలిగల ఆరాధ్య దైవం నాడ ప్రభు కెంపే గౌడ నూతన విగ్రహాన్ని శుక్రవారం కేటీ హళ్లిలో శిర ఎమ్మెల్యే టీబీ జయచంద్ర ఆవిష్కరించారు. పావగడ కింద ఉన్న చెరువులు నింపే కార్యక్రమం త్వరలో చేపడతామన్నారు. ఎంపీ గోవింద కారజోళ, ఎమ్మెల్యే వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, టీ నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

శభాష్ హృతిక్



పావగడ: తాలూకాలోని అరసికెరె గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి హెచ్ హృతిక్ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపికయ్యాడు. బెంగుళూరులోని రాష్ట్ర శిక్షణ పరిశోధన, శిక్షణ సంస్థ (డెసర్ట్) ఇటీవల నిర్వహించిన బాల వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో పాల్గొని తృతీయస్థానంలో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల సైన్స్ టీచర్ రేణుకా రాజ్ తెలిపారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్‌పై చేసిన నమూనాకు అందరిని నుంచి ప్రశంసలు అందుతున్నాయన్నారు.

10న మండల మీట్

సోమందేపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 10న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటలక్ష్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండలాధికారులు పాల్గొన్నాలన్నారు.

దసరా సందడి

సాక్షిబృందం: హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో ప్రజలు దసరా పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం నుంచే ఆయా ప్రాంతాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం జమ్మిచెట్ల వద్దకు చేరుకుని భక్తులు ప్రదక్షిణలు చేశారు. స్వామివార్లను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో భజనలు నిర్వహించారు. బంధుమిత్రుల రాకతో గ్రామాలకు తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది.



హిందూపురంలో అమ్మవారి ఊరేగింపు ఇలా..



అమరాపురంలో శ్రీదేవి అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం



రొద్దం: సీతారామ విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



పెనుకొండలో దేవతామూర్తుల విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం



పెనుకొండ మండలం చంద్రగిరిలో కుంటలో అమ్మవారిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం



చిలమత్తూరు మండలం దేమకేతేపల్లిలో చౌడేశ్వరీదేవి



హిందూపురం: బంగారు వజ్ర కవచధారణలో పేట వెంకటరమణస్వామి



మడకశిర: షిర్డిసాయిబాబా ఆలయంలో నిర్వహించిన పూజలకు హాజరైన భక్తులు



చోళసముద్రంలో వివిధ వేషధారణలతో భక్తులు



మడకశిర మండలం నీలకంఠాపురంలో ఎద్దుల బండ్లతో మాజీ మంత్రి రఘువీర జంబు సవారీ



లేపాక్షి: దుర్గాదేవిని ఊరేగిస్తున్న దృశ్యం



గుడిబండ మండలం నాచేపల్లిలో ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం



రొళ్ల మండలం టీడీ పల్లి వీరాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం



అగళి మండలం కొమరేపల్లిలో గురు బీరలింగేశ్వరస్వామి జలధి ఉత్సవం



భీమరాయనపల్లిలో ఉజ్జినప్ప, రామప్ప ఉత్సవ మూర్తుల ఊరేగింపు



హిందూపురం: కాంతార అలంకరణలో నృత్యాలు



హిందూపురం: మహాప్రత్యాంగిరదేవిగా బోయకొండ గంగమ్మదేవి



హిందూపురం: అలంకరణలో కొల్హాపూరి మహాలక్ష్మీదేవి



హిందూపురం: అలంకరణలో చౌడేశ్వరీదేవి



హిందూపురం: డీఆర్‌కాలనీ మారికాంబదేవి



హిందూపురం: ముదిరెడ్డిపల్లి పాండురంగస్వామి



పావగడ: గుర్రంపై ఊరేగుతున్న రాజా జయచంద్ర రాజు



హిందూపురం మండలం బేవనహళ్లిలో శమివృక్షం వద్ద పూజలు



హిందూపురంలో అమ్మవార్ల ఊరేగింపు



హిందూపురం: గంగమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

మహాత్మునికి ఘన నివాళి



పెనుకొండలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి సవిత



మడకశిర: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెనుకొండ/మడకశిర: పెనుకొండ పట్టణంలోని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఉన్న గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్న ఆర్యవైశ్యులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని కోర్టు సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి మంత్రి సవిత ఘన నివాళులర్పించారు. జాతిపిత ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. మడకశిర పట్టణంలో గురువారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పలువురు నేతలు, అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, వైస్ చైర్పర్సన్ వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఈసీలో ముగ్గురికి చోటు





మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం, మాజీ మంత్రి నర్సేగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం



మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: వైఎస్సార్‌సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో మడకశిర నియోజకవర్గానికి చెందిన ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలకు పార్టీ హైకమాండ్ చోటు కల్పించింది. ఈమేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ కమిటీలో రాష్ట్ర వ్యాప్తంగా 49 మందికి చోటు కల్పించగా మడకశిరకు చెందిన ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలకు స్థానం లభించింది. మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోపురుగుండు తిప్పేస్వామికి కమిటీలో స్థానం లభించింది. వీరిని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ తమపై ఎంతో నమ్మకంతో కమిటీలో స్థానం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అధినేత నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పని చేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. నర్సేగౌడ్, వైటీ ప్రభాకర్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం నాయకుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశ్వర్థనారాయణ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ హనుమంతు, సర్పంచు కరియన్న, బీసీ విభాగం జిల్లా కార్యదర్శి తిమ్మప్ప సన్మానించారు. అలాగే వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రవిశేఖర్ రెడ్డి, వాగేష్, పట్టణ కన్వీనర్ బోయ సతీష్ కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ సీఎం జగన్ క్రీడలను ప్రోత్సహించారు



గాద్రాళ్లపల్లిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దీపిక

చిలమత్తూరు: గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలను, క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహించారని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. మండల పరిధిలోని గాద్రాళ్లపల్లిలో గురువారం పునీత్‌రెడ్డి, ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. దీపిక మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర ద్వారా క్రీడల్లో మెరికలను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని వైఎస్ జగన్ తపించారన్నారు. చంద్రబాబులాగా అన్నీ తానే చేశానని చెప్పుకొనే వ్యక్తిత్వం ఆయనది కాదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఆదర్శరెడ్డి, రాజశేఖర్, కార్తీక్, చందు తదితరులు పాల్గొన్నారు.

నేడు కళ్లగేరిలో కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ

గోరంట్ల: మండల పరిధిలోని కళ్లగేరిలో శనివారం ఉదయం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో కాఫీ విత్ వైఎస్సార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ వెంకటేశు, పట్టణ కన్వీనర్ మేదరశంకర సంయుక్త ప్రకటనలో తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ పాల్గొంటారన్నారు. నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వృత్తి విద్యా కోర్సులతో ఉజ్వల భవిష్యత్

గోరంట్ల: విద్యార్థులు వృత్తి విద్యాకోర్సులను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బూదిలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బూదిలి ఉన్నత పాఠశాలలో సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో దసరా సెలవుల సందర్భంగా పదో తరగతికి చెందిన 20 మంది విద్యార్థులకు 10 రోజులపాటు చిలమత్తురు మండలంలో ఇంటర్న్‌షిప్ నిర్వహించారు. విద్యార్థులకు ఎస్ఏఆర్ సూపర్ మార్కెట్, ఫ్యాన్సీ గిఫ్ట్ షాపు, వస్త్ర దుకాణలు, రీటైల్ మార్కెటింగ్‌పై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు.

ట్రాక్టర్‌పై నుంచి కిందపడి ముగ్గురికి గాయాలు

అగళి: మండల పరిధిలోని హళ్లికేర పంచాయతీ లక్ష్మీపురంలో ట్రాక్టర్ ట్రాలీ పైకి లేవడంతో ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. లక్ష్మీపురం నుంచి ట్రాక్టర్ ట్రాలీలో కుర్చొని జయమ్మ, మరమ్మ, లక్ష్మమ్మ పొలం పనులకు బయలుదేరారు. అయితే హళ్లికేర వద్ద ట్రాలీ లేవడంతో ర్యాలీ నుంచి కిందకు జారిపడటంతో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. మరమ్మ , లక్ష్మమ్మను హిందుపురం, జయమ్మను అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

మడకశిర: పట్టణంలోని ముధుగిరి సర్కిల్‌లో గురువారం కేవీపీఎస్ (కుల వివక్ష పోరాట సమితి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుల వివక్ష నిర్మూలకు రాజీలేని పోరాటం చేస్తామని నాయకులు తెలిపారు. నాయకులు యోగానంద్, రామాంజనేయులు, రవి, వేమారెడ్డి, న్యాయవాది రాజారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక తయారీపై గ్రామసభలు

అమరాపురం: ఉపాధి పథకంలో భాగంగా 2026 -27 ఆర్థిక సంవత్సరానికి చేపట్టబోయే పనుల ప్రణాళిక తయారీపై గ్రామసభలను ఎంపీడీఓ రామరావు, ఏపీఓ శివన్న ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామ సభలో సర్పంచులు, ఉపాధి సిబ్బంది, కూలీలు, రైతుల సమక్షంలో పనులు గుర్తించారు.

నేడు డిజిటల్ బుక్ స్కానర్ ఆవిష్కరణ

అమరాపురం: స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో శనివారం ఉదయం పది గంటలకు వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ స్కానర్‌ను ఆవిష్కరించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తెలిపారు. కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరవుతారన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివరావాలని కోరారు.

బార్ కౌన్సిల్ నిర్ణయం హర్షణీయం

పెనుకొండ: న్యాయవాదుల సంక్షేమం కోసం ఏపీ బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని సీనియర్ న్యాయవాది ఏజీపీ భాస్కరరెడ్డి పేర్కొన్నారు. న్యాయవాదులకు గతంలో రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియో ఉండేదని ప్రస్తుతం దాన్ని రూ.9 లక్షలకు పెంచారన్నారు. అలాగే ప్రమాదవశాత్తూ లేదా ఇతర అనారోగ్య పరమైన విషయంతో వైద్యం పొందేందుకు సంక్షేమ నిధి కింద గతంలో రూ.1.5 లక్షలు ఉండేదని, దానిని నేడు రూ. 2.5 లక్షలకు పెంచారన్నారు. అలాగే ప్రాక్టీస్ నుంచి రిటైర్డ్ అయిన వారికి సైతం రూ. 4 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇచ్చేందుకు బార్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుందన్నారు. దీనివల్ల న్యాయవాదులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.